**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 26.08.2026** **సమయం: 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. మానవతా విలువలు, సంస్కృతి సాంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ తదితర అంశాలకు ప్రాధాన్యం ఇచ్చేలా విద్యా బోధన జరగాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
2. అవినీతి, ఆర్థిక అవకతవకల ఆరోపణల పై సమాధానం చెప్పలేని కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్ వి సుభాష్ వ్యాఖ్యానించారు
3. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా మిలాద్ – ఉన్ – నబీ పర్వదినాన్ని జరుపుకు0టూన్నారు.
4. కోదాడ సమీపంలో ఈ రోజు సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మరో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది.
5. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

.......................................................................

**తుమ్మల**

మానవతా, నైతిక విలువలు, సంస్కృతి సాంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థకు ప్రాధాన్యం ఇచ్చేలా విద్యా బోధన జరగాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, జింకల తండాలో గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి ఆయన ఈ రోజు శంకుస్థాపన చేశారు. 13.10 ఎకరాల్లో నిర్మించే స్వామి

నారాయణ గురుకుల పాఠశాలలో 1 నుంచి 12 వ తరగతి వరకు విద్యను బోధిస్తారని ఆయన చెప్పారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల ప్రాంగణం, భవనాలు ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకుంటాయని ఆయన చెప్పారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలతో పాటు మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

....పిటిసి- ఖమ్మం

**బిజెపి**

అవినీతి, ఆర్థిక అవకతవకల పై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పలేని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సొంత మంత్రి పైనే క్రమశిక్షణ చర్య తీసుకోవాలని అనుకోవడం హాస్యాస్పదమని, ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్ వి సుభాష్ వ్యాఖ్యానించారు. అవకతవకలను ప్రశ్నించే వారి పట్ల కాంగ్రెస్ పార్టీకి గల అసహనానికి ఇది నిదర్శనమని ఆయన అన్నారు. మంత్రి కొండా సురేఖ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తమ అధిష్ఠానానికి నివేదించినట్లు వచ్చిన వార్తల పై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రజాధనం దుర్వినియోగం పై మంత్రి సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత స్పందించటంలో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. మంత్రిపై క్రమశిక్షణ చర్యల పేరుతో బెదిరించకుండా వారు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని సుభాష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలిత ఇతర రాష్ట్రాలలో కూడా వెలుగు చూస్తున్నాయని ఆయన అన్నారు. ఆయా రాష్ట్రాలలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఢిల్లీలోని అధిష్టాన వర్గాన్ని ప్రసన్నం చేసుకోవాలా లేదా ఆర్థికంగా లబ్ధి చేకూర్చలా అనే విషయం పై కాంగ్రెస్ పార్టీ ప్రజలకు స్పష్టం చేయాలని ఆయన అన్నారు. అవినీతిపై సొంత పార్టీ నాయకులే చేస్తున్న ఆరోపణలపై పారదర్శక విచారణకు ఆదేశించకుండా వారి గొంతు నొక్కేందుకు సుభాష్ ఆరోపించారు.

.... మహేష్ సర్

**మిలాద్ ఉస్ నబీ**

మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని ఈ రోజు ఘనంగా జరుపుకున్నారు. ఊరేగింపులు నిర్వహించారు గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్వదినం స్ఫూర్తితో శాంతి, సామరస్యం, సమైక్యత మరింత బలపడేందుకు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలిన గవర్నర్ తమ సందేశంలో పిలుపునిచ్చారు. ప్రవక్త జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ, అందరూ సామరస్యంతో మెలుగుతూ దేశ పురోగతికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు .

.... డెస్క్

**మిలాద్ నబీ-మహేష్ కుమార్**

నిజామాబాద్ మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి పాల్గొన్నారు. నెహ్రూ పార్కులో ఏర్పాటైన సభలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రపంచానికి ప్రేమ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి గొప్ప విలువలను చాటిచెప్పాయని మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. మనిషిని మనిషిగా గౌరవించడం, ప్రేమించడం, కష్టాల్లో ఒకరికొకరు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని, ప్రవక్త ప్రబోధన అదే అని ప్రభుత్వ షబ్బీర్ అలీ అన్నారు. అంతకు ముందుగా ఖిలా రోడ్డు నుంచి మిలాద్ ఉన్ నబీ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది.

....పీటీసీ-నిజామాబాద్

**మిలాద్-ఉస్-నబి – జిల్లాలు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మిలాద్-ఉన్-నబి వేడుకలు శాంతియుత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ, ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపి కీర్ పంపిణీ చేశారు. జిల్లా

వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ర్యాలీలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారికి మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ మంచినీటి సీసాలు, పండ్లు పంపిణీ చేశారు.

....పీటీసీలు-రాజన్న సిరిసిల్లా, మంచిర్యాల

**గ్రామసభలు – లీడ్**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రేపు గ్రామసభలు నిర్వహిస్తారు. ఓటర్ల జాబితాలను ప్రకటించి అభ్యర్థుల నుంచి ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.

వరంగల్ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో రేపు గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తామని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఓటర్ల జాబితాను సంబంధిత బిఎల్ఓ లు చదివి వినిపిస్తారని, ఓటర్లు తమ పేర్లు, వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చనిపోయిన, వలస వెళ్ళిన, లేదా రెండు చోట్ల పేర్లు ఉన్న ఓటర్ల జాబితాను గ్రామ సభలలో పరిశీలనకు ఉంచుతామని చెప్పారు. జాబితాల్లో ఏమైనా తప్పులు ఉంటే సరిచూసుకోవాలని కోరారు.

కామారెడ్డి జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా రేపు గ్రామ సభలు నిర్వహిస్తామని కలెక్టర్ ప్రతిమా సింగ్ చెప్పారు. ఈ సందర్భంగా ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఓటర్లు తమ పేర్లను పరిశీలించుకొని, అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అన్నారు.

రాజన్న సిరిసిల్లా జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబంధించి రేపు గ్రామసభలు నిర్వహించి, ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటిస్తామని కలెక్టర్ గరిమా అగర్వాల్ తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు, రెవిన్యూ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

....పిటిసి- వరంగల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్లా

**ప్రారంభోత్సవం**

ఏటూరు నాగారం, తాడ్వాయి మండలాల్లో 4.46 కోట్ల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి ధనసరి సీతక్క ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....

**బైట్ ......**

....పిటిసి- ములుగు

**రోడ్డు ప్రమాదం...**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ద్వారకుంట శివారులో ఈ ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మరణించారు.వారిలో ఒక పురుషుడు, అయిదుగురు మహిళలు ఉన్నారు. 20 మంది గాయపడ్డారు. వారిని కోదాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ నుంచి ఏలూరు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు, ఆగి ఉన్న కంటైనర్ ఢీకొనడంతో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మృతులు ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లాకు తేలప్రోలు, విజయవాడకు చెందిన వారిగా గుర్తించారు.

ఈ ప్రమాదం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

....డెస్క్, పీటీసీ-నల్గొండ

**ఖేలో ఇండియా**

రాష్ట్రంలో డిసెంబర్ లో జరిగే ఖేలో ఇండియా యువజన క్రీడలకు కేంద్ర ప్రభుత్వం 22 కోట్ల రూపాయలను విడుదల చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాల్లో జరిగే ఈ పోటీలు దేశవ్యాప్తంగా 6 వేల మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈసారి క్రీడా నిర్వహణ రాష్ట్రానికి దక్కటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

....డెస్క్

**వృక్ష రక్షా బంధన్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని పార్క్ లో రక్షా బంధన్ సందర్భంగా చెట్లకు రాఖీలు కట్టి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ప్రకృతి మిత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు యోగీశ్వర్ ఈ సందర్భంగా ఆకాశవాణితో మాట్లాడుతూ....

**<u>బైట్</u> ....**

....పిటిసి- మంచిర్యాల

**హనుమకొండ అభివృద్ధి పనులు**

హనుమకొండ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయితీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాలు, సిసి రోడ్లను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో ఈ రోజు జరిగిన సమీక్షా సమావేశంలో ఆదేశించారు. అభివృద్ధి పనులపై ప్రతి వారం సమీక్షా నిర్వహిస్తామని ఆయన చెప్పారు.

....పిటిసి- హనుమకొండ

**వాతావరణం**

రాష్ట్రంలో అనేక జిల్లాల్లో ఈరోజు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్ మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

....డెస్క్

**ఆరోగ్య కేంద్రం**

వరంగల్ జిల్లా, రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు వేసే వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించారు. మందుల నిల్వ, గడువుతీరిన మందుల పై ఆరా తీశారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా అధికారులను ఆదేశించారు.

....పిటిసి- వరంగల్

**సంగారెడ్డి – రుణాలు**

సంగారెడ్డి జిల్లాలో వివిధ రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను నూరు శాతం సాధించేందుకు అన్ని బ్యాంకులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పాండు కోరారు. బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ, త్రైమాసిక సమావేశంలో ఆయన మాట్లాడారు.

....పిటిసి- సంగారెడ్డి